
ఎర్రగడ్డలోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో భరతనాట్యం చేసినవారికి బహుమతులు అందజేస్తున్న గూడూరి విజయలక్ష్మి, చింతపల్లి శోభారెడి తదితరులు


రాజీవ్‌నగర్ గణేశ్ మండపంలో లడ్డూను సొంతం చేసుకున్న తల్లా నాగేంద్ర కుమార్


వెంకటగిరి డెవలప్‌మెంట్ యూత్ ఏర్పాటుచేసిన గణపతికి పూజలు నిర్వహించిన కావ్య కిషన్‌రెడ్డి, నిర్వాహకులు


రాజీవ్ నగర్ గణేశ్ మండపంలో వినాయకుడి వద్ద లడ్డూను సొంతం చేసుకున్న చిన్నం కనకదుర్గ


గౌతంనగర్‌లో గణేశుడికి పూజలు చేసిన భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి కార్యనిర్వాహక సభ్యుడు గోవర్దన్

పార్వతీపుత్రుడికి కొనసాగుతున్న పూజలు


బంజారానగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పూజలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మంగళవారం నిమజ్జనాలు ఉండటంతో సోమవారం వినాయక విగ్రహాలను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. తుది వీడ్కోలు పలికేందుకు నిర్వాహకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. సోమవారం భారీగా అన్నదానాలు చేశారు. ప్రముఖులు సైతం మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఫిలింనగర్ మహా గణపతి నిమజ్జనం కోసం పోలీసులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రశాంతంగా నిమజ్జనాలు చేయాలని నిర్వాహకులకు సూచించారు.

లక్షల్లో పలికిన గణపతి లడ్డూల

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రులు పురస్కరించుకుని తొమ్మిది రోజులుగా పూజలు అందుకున్న వినాయక విగ్రహాలను పలు ప్రాంతాలలో సోమవారం నిమజ్జనానికి తరలించారు. ఎర్రగడ్డ రాజీవ్‌నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో లడ్డూ వేలంపాట నిర్వహించారు. రాజీవ్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్ మాట్లాడుతూ ఉత్సవాలను కమిటీ సహకారంతో వైభవంగా పూర్తి చేశామన్నారు. ప్రతి సంవత్సరం వినాయక లడ్డూల వేలంపాట లక్షల్లో పలుకుతుందని అన్నారు. వేలం పాటలో వినాయకుడి పెద్ద లడ్డును రూ.1,20,116 లకు పల్ల నాగేంద్ర కుమార్ వేలం పాటలో దక్కించుకున్నారు. వినాయకుడి చిన్న లడ్డును రూ.71,116 లకు చిన్నం కనకదుర్గ వేలంపాటలో సొంతం చేసుకున్నారు. అనంతరం నిమజ్జన యాత్ర అతి వైభవంగా నిర్వహించారు.

కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీవాసులు చంద్రశేఖర్ రెడ్డి, కిలారి సత్యనారాయణ, హేమ, లక్ష్మీ చౌదరి, మోహన్ రావు, రజిని, జగన్ తదితరులు పాల్గొన్నారు.


ఎస్పీటీనగర్‌లో అన్నదానం చేస్తున్న జీవశ్రీ ఆయుర్వేదిక్ వెల్‌నెస్ ఫౌండేషన్ సభ్యులు


వెంకటగిరిలో రూ.50,016 వేలకు లడ్డూను కైవసం చేసుకున్న బీజేపీ నాయకుడు బడుగు సతీష్


ఖైరతాబాద్ గణపతి దర్శనానికి పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు... పోలీసులు అనుమతించకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు


ఫిలింనగర్ వినాయకుడి వద్ద పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ దంపతులు


దుర్గాభవానీనగర్‌లో వినాయక మండపాన్ని సందర్శించి పూజలు చేసిన ఫిలింనగర్ పోలీసులు


బల్కంపేటలో వినాయకుడికి పూజలు చేసిన శ్రీ వేంకటేశ్వర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు


బల్కంపేటలోని సాయిబాబా ఆలయం వద్ద గణేశునికి పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ శేషుకుమారి


గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ దంపతులు

హనుమాన్ దేవాలయంలో గణపతి పూర్ణాహుతి హోమం

సనత్‌నగర్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ హనుమాన్ దేవస్థానంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి పూర్ణాహుతి మహా యజ్ఞ హోమాన్ని ఆలయ ఈవో శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి, డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గణపతి నవరాత్రులు అంటేనే రాష్ట్రమంతటా ఎదురుచూసే పండుగ అని, అందరూ భక్తిశ్రద్ధలతో చేసే గణపతి నవరాత్రి ఉత్సవాలని, అందరిపై గణనాథుని దీవెనలు నిండుగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పరుశురాం రవీంద్రాచార్యులు, ఆలయ అర్చకులు వెంకట్, సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.


గణేశ్ నిమజ్జనం సందర్భంగా సైఫాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద గణపతి విగ్రహాలను తీయడానికి పెట్టిన క్రేన్లు

తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసమే హైడ్రా

● దానం నాగేందర్



తిరుమల, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజల శ్రేయస్సు కోసమే సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తెలంగాణలో చాలా ప్రాంతాలు, చెరువులు అన్యాక్రాంతమయ్యాయన్నారు. అనేక ప్రదేశాల్లో కబ్జాలను తొలగించేందుకు హైడ్రా తీసుకువచ్చామన్నారు. హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి, అన్యాక్రాంతమైన ప్రాంతాల్లో ఉన్న వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నా య ఏర్పాట్లు చేసే అంశాలపై ఆలోచనలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసమే తప్ప వ్యక్తిగతంగా ఎవరిపైనా కక్షసాధింపు కోసం కాదన్నారు. తిరుమల శ్రీవారిని కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్న ఆయన ఆలయం ఎదుట మీడియాతో మాట్లాడారు. విభజన తర్వాత మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గాంధీని పట్టుకుని బీఆర్‌ఎస్ నేత కౌశిక్‌రెడ్డి ఆంధ్రాకు చెందిన ఎమ్మెల్యే అంటూ మాట్లాడటం దారుణమన్నారు. ఏపీ, తెలంగాణ అనే విభేదాలు పుట్టించి అక్కడున్న వారిని భయాందోళనకు గురిచేసేలా జరుగుతున్న కుట్రపై ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందన్నారు. వచ్చే కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా ప్రజలు తప్పకుండా బీఆర్‌ఎస్‌కు బుద్ధి చెప్తారన్నారు. తన మనవరాలి పుట్టువెంట్రుకలు సమర్పించేందుకు కుటుంబ సమేతంగా తిరుమలకు వచ్చి శ్రీవారి ఆశీస్సులు తీసుకున్నామన్నారు.


దాడిలో గాయపడిన విజయేందర్‌రెడ్డి అతని భార్య, అల్లుడు

కారుతో ఢీకొట్టి.. ఆపై దాడి

● మద్యం మత్తులో రచ్చ చేసిన యువకులు

చాదర్‌ఘాట్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఉన్న యువకులు కారు నడుపుతూ ఎదురుగా వెళ్తున్న మరో కారును ఢీకొట్టిన ఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు.. ముసారాంబాగ్ శాలివాహననగర్ కాలనీకి చెందిన కె.విజయేందర్‌రెడ్డి తన కుమార్తెను ఆస్పత్రికి తీసుకెళ్లి తిరిగి వచ్చాడు. ఇంటి ముందు కారు ఆపి ఆయనతో పాటు భార్య అల్లుడు దిగుతుండగా వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. విజయేందర్‌రెడ్డి, అతని భార్య నిర్మలారెడ్డి, అల్లుడు సాయిపవన్‌రెడ్డి యువకులను వారించగా మద్యం మత్తులో ఉన్న అఖిల్‌తో పాటు మరికొందరు కలిసి వారిపై దాడిచేశారు. దీంతో వారికి గాయాలయ్యాయి. బాధితులు మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స అందించారు. దాడికి పాల్పడిన అఖిల్‌ను శాలివాహననగర్ కాలనీలోని మణికంఠ పూజా స్టోర్స్ యజమాని కుమారుడిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడికి పరీక్షలు చేయగా మద్యం తాగినట్లు తేలింది. కేసును మలక్‌పేట ఎస్‌ఐ సంజీవరెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

గణేశ్ శోభాయాత్రలో నిబంధనలు పాటించాలి

● డీజేలకు అనుమతి లేదు
● 268 మంది సిబ్బందితో భారీ బందోబస్తు
● నిబంధనలు మీరితే చర్యలు తప్పవు


ఏసీపీ మోహన్ కుమార్


సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతున్న జూబ్లీహిల్స్ డివిజన్ ఏసీపీ వెంకటగిరి

పంజాగుట్ట, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రి సందర్భంగా మండపాల నిర్వాహకులు నిబంధనలను పాటించాలని, శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిమజ్జన శోభాయాత్రలు జరుపుకోవాలని పంజాగుట్ట పోలీస్ సబ్ డివిజన్ ఏసీపీ ఎస్. మోహన్ కుమార్ సూచించారు. శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలు మీరితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పంజాగుట్ట, మధురానగర్ పీఎస్‌ల పరిధిలో అధికారికంగా 372 విగ్రహాలు ఏర్పాటయ్యాయన్నారు. భారీ బందోబస్తు ఏర్పాట్లను చేపడుతున్నామని, ఇప్పటికే రౌడీ షీటర్లను, కమ్యూనల్ రౌడీ షీటర్లను బైండోవర్ చేశామని తెలిపారు. పంజాగుట్ట పీఎస్ పరిధిలో అధికారికంగా 159, మధురానగర్ పీఎస్ పరిధిలో 213 విగ్రహాలు ప్రతిష్ఠించారు. మొత్తం 19 పికెట్లు, 18 పుషింగ్ పార్టీలు, 5 రోప్ పార్టీలు, 4 మొబైల్ పార్టీలు, 6 మొబైల్ క్రేన్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. బోరబండ, ఎస్‌ఆర్ నగర్, సనత్‌నగర్, కూకట్పల్లి, తదితర పీఎస్‌లకు చెందిన విగ్రహాలు హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనానికి రానున్న నేపథ్యంలో చివరి విగ్రహం తమ పరిధి దాటే వరకు బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు.

బాధ్యతగా వ్యవహరించాలి: ఏసీపీ వెంకటగిరి

బంజారాహిల్స్, సెప్టెంబర్ 16(ఆంధ్రజ్యోతి): పోలీసులు బాధ్యతగా వ్యవహరిస్తూ నిమ్మజ్జనం శాంతియుతంగా పూర్తి చేయాలని జూబ్లీహిల్స్ డివిజన్ ఏసీపీ వెంకటగిరి అన్నారు. సవేరా ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిమజ్జనం వేడుకల్లో పాల్గొననున్న సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ నిమజ్జనంలో పాల్గొనే పోలీసులు తమకు కేటాయించిన స్థానంలో విధులు నిర్వహించాలని సూచించారు. మండప నిర్వాహకుల సమన్వయంతో విగ్రహాలను హుస్సేన్‌సాగర్‌కు తరలించాలన్నారు. ఆహారం సమయానికి అందించేలా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్‌కు ఆటంకాలు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణపతి సేవలో ఖైరతాబాద్ వాసులు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఖైరతాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ గణపతిని దర్శించుకోవడానికి 10 రోజులుగా లక్షలాది మంది భక్తులు వచ్చారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఒక్కోరకమైన ప్రసాదంతో పాటు గణపతి వద్ద పనిచేస్తున్న వలంటీర్లు, పోలీసులు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ ప్రతినిధులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యులకు నిత్యాన్నదానం జరిగింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దానం నాగేందర్ ఆధ్వర్యంలో ప్రసాదంతో పాటు నాణ్యతతో కూడిన భోజనం సమకూర్చడంతో ఇక్కడ పని చేసిన పోలీసు అధికారులతో పాటు వలంటీర్లు సంతోషం వ్యక్తం చేశారు.

శ్రమించిన పోలీసులు..

ఖైరతాబాద్ గణపతిని 10 రోజుల్లో 25 లక్షల మందికి పైగా దర్శనం చేసుకున్నారు. శని, ఆదివారాల్లోనే లక్షల మంది భక్తులు వచ్చారని, ప్రతి ఒక్కరికీ దర్శనం కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపడం వెనక పోలీసుల శ్రమ దాగుంది. ఇక్కడ ముగ్గురు డీఎస్పీలు, 11 మంది ఇన్‌స్పెక్టర్లు, 33 మంది ఎస్‌ఐలతో పాటు సిబ్బంది రాత్రింబవళ్లు పనిచేశారు. మరోవైపు ఎప్పటికప్పుడు భక్తుల రాకపోకలను అనుక్షణం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తూ ఎటాంటి అనుమానాలు వచ్చినా వెంటనే డ్యూటీలో ఉన్న వారిని అప్రమత్తం చేశారు పోలీసు అధికారులు


భారీ గణపతిని తరలించేందుకు ముస్తాబైన ట్రాలీ

నెలరోజుల్లో 8 బైక్‌ల చోరీ

● ఇద్దరు నిందితుల అరెస్ట్

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): బైక్‌ల చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు ఘరానా దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుదీంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల ఎస్‌ఆర్‌నగర్, బంజారాహిల్స్, మధురానగర్, కాచిగూడ, దోమలగూడ తదితర ప్రాంతాల్లో వరుసగా బైక్ చోరీలు జరుగుతున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుదీంద్ర ఆదేశాలతో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు. సాంకేతిక ఆధారాలు సేకరించిన నిఘా పెట్టి ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకున్నారు. వారిని విచారించగా ఇద్దరూ కడప జిల్లాకు చెందిన ధర్మతేజ అలియాస్ సన్ని, గుర్రప్ప అలియాస్ సంపత్‌గా తేలింది. ధర్మతేజ గతంలో కడప, విజయవాడ, హైదరదాబాద్‌లలో బైక్ చోరీలకు పాల్పడి జైలుకెళ్లాడు. ఆగస్టు మొదటి వారంలో జైలు నుంచి విడుదలైన సన్ని తన స్నేహితుడు సంపత్‌తో కలిసి ముఠాగా ఏర్పడ్డాడు. హైదరాబాద్‌లో బైక్‌లు చోరీ చేసి, సులభంగా డబ్బులు సంపాదించాలని పథకం వేశాడు, ఇద్దరూ కలిసి ఇటీవల నగరంలో నెల రోజుల వ్యవధిలోనే 8 బైక్‌లు చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఎస్ఆర్‌నగర్ పోలీసులు నిందితులను రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కర్ణాటక నుంచి టెట్రా మద్యం

● నగరంలో విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

పేట్‌బషీరాబాద్ సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా ఇతర రాష్ట్రాల నుంచి గుట్టుచప్పుడు కాకుండా టెట్రా మద్యం ప్యాకెట్లు తీసుకొచ్చి నగరంలో విక్రయించేందుకు యత్నిస్తున్న వ్యక్తిని కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ మహదేవపురంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న భవనం వద్ద శివ సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. కర్ణాటక రాష్ట్రం సేడం జిల్లా నుంచి ఓ ప్రైవేట్ ట్రావెల్స్‌లో 67 టెట్రా మద్యం ప్యాకెట్లు దిగుమతి చేసుకొని విక్రయిస్తున్నాడు.

సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. టెట్రా మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించారు.

పెట్రోల్ బంక్‌లో మహిళపై దాడి

మంగళ్‌హాట్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): పెట్రోల్ బంక్‌లో ఇద్దరి మధ్య వివాదం తలెత్తడంతో ఒకరిపై ఒకరు దాడిచేసుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పరిస్థితుల నెలకొన్నాయి. పాతబస్తీ ఉప్పుగూడ ప్రాంతానికి చెందిన విజయ్‌కుమార్, అతడి కుటుంబ సభ్యులు మూడు ద్విచక్ర వాహనాలపై ఖైరతాబాద్‌లో భారీ వినాయకుడిని చూడటానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్నారు. విజయ్‌కుమార్ నాంపల్లి చౌరస్తా వద్ద గల పెట్రోల్‌బంక్‌లో తమ వాహనాల్లో పెట్రోల్ పోయించుకునేందుకు లైన్‌లో నిలబడ్డాడు. అతడి ద్విచక్ర వాహనం హసన్(35) అనే వ్యక్తి వాహనానికి తగిలింది. దీంతో ఇద్దరి మధ్య వివాదం తలెత్తడంతో అసభ్య పదజాలంతో దూషించుకున్నారు. అక్కడే నిలబడిన విజయ్‌కుమార్ భార్య.. తన భర్తను ఎందుకు తిడుతున్నావని హసన్‌ను ప్రశ్నించింది. కోపోద్రేక్తుడైన అతడు ఆమెపై దాడి చేశాడు. మహిళ విషయాన్ని బంధువులకు చెప్పడంతో హసన్‌పై దాడి చేయడంతో నాంపల్లి రైల్వేస్టేషన్‌కు పారిపోయి దలదాచుకున్నాడు. రైల్వే పోలీసులు అతడిని ఆబిడ్స్ పోలీసులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ కావడంతో సెంట్రల్ అడిషనల్ ట్రాఫిక్ డీసీపీ ఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలను సముదాయించి అక్కడి నుంచి పంపించడంతో పరిస్థితి సద్దుమణిగింది. అయితే దాడికి పాల్పడిన వ్యక్తి హసన్ మద్యం తాగాడని స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

బర్కత్‌పుర, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. యాకత్‌పుర - ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల మధ్య సోమవారం 45 ఏళ్ళ వయసు గల వ్యక్తి పట్టాలు దాటుతున్నాడు. వేగంగా వచ్చిన రైలు ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

ఈనెల 10న ఉప్పుగూడ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు ఢీకొని గాయపడిన వ్యక్తి (52) చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ రెండు కేసులను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ భాష ఔన్నత్యం ఎంతో గొప్పది


ప్రిన్సిపాల్ ప్రభును సత్కరిస్తున్న డాక్టర్ ఎస్. నిశ్చల తదితరులు

రాంనగర్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ భాషా ఔన్నత్యం ఎంతో గొప్పదని స్వామి వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.ప్రభు అన్నారు. కళాశాల తెలుగు విభాగం అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.నిశ్చల ఆధ్వర్యంలో సోమవారం కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కె. ప్రభు మాట్లాడుతూ.. తెలంగాణ యాస, ప్రాసలో ఎంతో మాధుర్యం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రభును డాక్టర్ ఎస్.నిశ్చల సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల న్యాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పద్మజ, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జగన్, వాణిజ్య శాస్త్ర సీనియర్ అధ్యాపకుడు కె.అంజనేయులు, భౌతిక శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు చందన, సాయి తదితరులు పాల్గొన్నారు.


ఆనంద్‌నగర్‌లో శ్రీ సాయి యూత్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన వినాయక మండపంలో పూజలు నిర్వహించిన పశ్చ కాణ దేవిడ్ రాజును సన్మానిస్తున్న అసోసియేషన్ నాయకులు బాలిస్ట్ ప్రవీణ్ తదితరులు


ఇందిరానగర్ కాలనీలో శివాజీ సేవక్ యూత్ ఏర్పాటుచేసిన మండపంలో గణపతి లడ్డూను రూ. 85 వేలకు వేలం పాటలో సొంతం చేసుకున్న ఖైరతాబాద్ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఆదర్శ్ వంశీకర్ కుటుంబీకులు


ఖైరతాబాద్ గణపతి వద్ద భోజనాలు చేస్తున్న పోలీసులు


సికింద్రాబాద్ టకారబస్తీలోని మండపం వద్ద పూజలు చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, మల్లికార్జున్ తదితరులు


గణేశుడి నిమజ్జన ఊరేగింపులో తీన్మార్ డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్


చిలకలగూడ మున్సిపల్ మైదానంలోని మండపం వద్ద గణేశుడికి పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు


పద్మావతి అపార్ట్‌మెంట్‌లో వినాయక మండపం వద్ద పూజలు చేస్తున్న మహిళలు


ఖైరతాబాద్ గణేశుడిని దర్శించుకున్న సూర్యాపేట జిల్లా జడ్జి గోవర్ధన్‌రెడ్డి, హైకోర్టు మాజీ సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ గౌడ్, జేబీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ భాస్కర్‌రెడ్డి తదితరులు

కనులపండువగా గణేశ్ ఉత్సవాలు

- టకారబస్తీలో పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- పలు ప్రాంతాల్లో అన్నదానం, లడ్డూల వేలం
- బ్యాండ్ మేళాలతో నిమజ్జనానికి తరలింపు

తిరుమలగిరి/మారేడుపల్లి/చిలకలగూడ/అమీర్‌పేట/బోయిన్‌పల్లి/బోయినపల్లి/రాంగోపాల్‌పేట్/అడ్డగుట్ట/సనత్‌నగర్ (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ నియోజక వర్గాలలో గణేశ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకొంటున్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా మండపాలలో ప్రతిష్ఠించిన గణేశుడికి ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం వినాయక మండపాల వద్ద ప్రత్యేకపూజలు, మహిళలతో సామూహిక కుంకుమార్చన, ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు, అనంతరం గణేశ్ లడ్డూకు వేలం పాట వేశారు. అన్నదాన కార్యక్రమాలు చేశారు. అనంతరం బ్యాండ్ వాయిద్యాలు, కోలాట ప్రదర్శనతో గణేశుడి విగ్రహాలను నిమజ్జనానికి తీసుకెళ్లారు.


రూ. 1.92 లక్షలకు లడ్డూను దక్కించుకున్న విమలారామన్


రూ. 41 వేలకు గణేశుడి లడ్డూను కైవసం చేసుకున్న నరేందర్‌రెడ్డి

- సికింద్రాబాద్ టకారబస్తీలో అశోక్ వ్యాయమశాల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, రాంగోపాల్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుండిగల మల్లికార్జున్ తదితరులు హాజరై పూజలు చేశారు. సూర్యాపేట జిల్లా జడ్జి గోవర్ధన్‌రెడ్డి, హైకోర్టు మాజీ సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ గౌడ్, జేబీఎస్ ఆర్టీసీ డిపో మేనేజర్ భాస్కర్‌రెడ్డి, సుప్రీం కోర్టు న్యాయవాది మోహిత్ కృష్ణ తదితరులు ఖైరతాబాద్ గణేశుడిని దర్శించుకుని పూజలు చేశారు.గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు వీణ, కాసుల వికాస్, శ్రీకాంత్. చక్రవర్తిలు సాదరంగా ఆహ్వానించారు. విఘ్నాలు తొలగించి తెలంగాణ రాష్ట్ర ప్రజలందరినీ చల్లంగా చూడాలని ప్రార్థించినట్టు వారు తెలిపారు.
- వెస్ట్‌మారేడుపల్లి సంజీవయ్యనగర్‌లో ఏర్పాటు చేసిన ఎస్‌టీఎఫ్‌ఏ గణేశ్ మండపం వద్ద ఉత్సవ నిర్వాహకులు లడ్డూకు వేలం పాట నిర్వహించగా, రిషికేష్ శేషగిరి లక్ష రూపాయలకు సొంతం చేసుకున్నాడు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నవీన్ కుమార్ అతడికి లడ్డూ అందజేశారు. బోయిన్‌పల్లిలోని సాయిపధ్వజ ఎవెన్యూకాలనీలో ఏర్పాటుచేసిన గణేశుడి విగ్రహాన్ని సోమవారం నిమజ్జనం చేశారు. అంతకు ముందు లడ్డూను వేలం వేయగా, రూ. 41 వేలకు నరేందర్‌రెడ్డి సొంతం చేసుకున్నారు. తుకారాంగేట్, బుద్దానగర్‌లోనిఇ న్యూబర్ట్స్ ఫ్రెండ్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గణేశుడి లడ్డూకు వేలం పాట నిర్వహించగా, రూ.1.92 లక్షలకు విమలారామన్ దక్కించుకున్నారు. కంటోన్మెంట్ 6వ వార్డు సీతారాంపురంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండుయాద్ పూజలు చేశారు. అనంతరం నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు.కాలనీవాసులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.
- చిలకలగూడ మున్సిపల్ మైదానంలో అకీషా ఫౌండేషన్ అధ్యక్షుడు బండపల్లి సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో బీజేపీ నాయకులు వెంకటేష్ గౌడ్, ప్రవీణ్, మహేష్, రవి, తదతరులు ప్రత్యేక పూజలు చేశారు. మైలార్‌గడ్డ, పద్మావతి అపార్ట్‌మెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మహిళలు ప్రత్యేక పూజ చేశారు.బల్కంపేటలోని సాయిబాబా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి మండపాన్ని సోమవారం మాజీ కార్పొరేటర్ శేషుకుమారి దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులతో గణేశుడికి ప్రత్యేక పూజలు చేశారు. సనత్ నగర్ హనుమాన్ దేవస్థానంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణపతి పూర్ణాహుతి మహా యజ్ఞ హోమాన్ని ఆలయ ఈవో శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి పాల్గొని భక్తుల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు


చిన్నారులను సత్కరిస్తున్న కార్పొరేటర్ సునీత

అలరించిన చిన్నారుల నృత్యాలు

మెట్టుగూడ వినాయక మండపం వద్ద సోమవారం నిర్వహించిన చిన్నారుల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు అలరిచాయి. వినాయక స్తుతి పాటలకు చిన్నారులు తమ నృత్య భంగిమలు, హావభావాలతో నాట్యం చేసి ఆకట్టుకున్నారు. కార్పొరేటర్ రాసూరి సునీత చిన్నారి కళాకారులను శాలువతో సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమమం నిర్వహించారు.

ఎమ్మెల్యే శ్రీగణేశ్ తీన్మార్ డ్యాన్స్

బోయిన్‌పల్లి ప్రభుత్వ బాలుర పాఠశాల సమీపంలోని విద్యాగణపతి ఆలయ ఆవరణలో రాణాప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ నేతృత్వంలో గణపతి నవరాత్రులలో 9 రోజులపాటు భక్తులతో గణనాధుడు పూజలందుకున్నాడు. గణపతి నిమజ్జన కార్యక్రమం ఆదివారం ప్రారంభమై సోమవారం తెల్లవారు జామున ముగిసింది. జయనగర్‌కాలనీలోని నల్లపోచమ్మ ఆలయం వద్ద డీజే కార్యక్రమంలో జంపన్నప్రతాప్, బీజేపీ నాయకుడు భానుక మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకుడు దండుగుల యాదగిరిలతో కలిసి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ తీన్మార్ డ్యాన్స్ చేసి సందడి చేశారు.

నిమజ్జనం గొప్పగా జరిగేలా చూడాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడుపల్లి, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): గణేష్ శోభాయాత్ర, వినాయక విగ్రహాల నిమజ్జనం గొప్పగా జరిగేలా చూడాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. 9 రోజులపాటు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించి విగ్రహాలను నిమజ్జనం చేస్తారని అన్నారు. గణేశ్ నవరాత్రుల నిర్వహణ, నిమజ్జనం దేశంలోనే హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. నిమజ్జన్నాని వీక్షించేందుకు నగరంతోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, భక్తులు వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సోమవారం ఆయన ఓ ప్రకటనలో సంబంధిత అధికారులను కోరారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం కొనసాగేలా చూడాలన్నారు.


ఎస్‌టీఎఫ్‌ఏ గణేశ్ మండపం వద్ద లక్ష రూపాయలకు లడ్డూను కైవసం చేసుకున్న రిషికేష్ శేషగిరి


గణేశుడి విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళ్తున్న పాండుయాదవ్ తదితరులు


గణపతి పూర్ణాహుతి హోమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, బాల్‌రెడ్డి తదితరులు


వినాయకుడి పూజల్లో వేంకటేశ్వర వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు


బల్కంపేట వినాయక మండపంలో పూజలు చేస్తున్న మాజీ కార్పొరేటర్ శేషుకుమారి

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి


- బీజేపీ రాష్ట్ర కార్గవర్గ సభ్యుడు రవిప్రసాద్‌గౌడ్

బౌద్ధనగర్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విమోచనలో కీలక పాత్ర పోషించిన సర్దార్ వల్లబ్‌భాయి పటేల్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని బీజేపీ రాష్ట్ర కార్గవర్గ సభ్యుడు రవిప్రసాద్‌గౌడ్ డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ మైదానంలో జరిగే విమోచన వేడుకలకు సిద్ధమయ్యే కళాకారుల రిహార్సల్‌ను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడకలకు వివిధ జిల్లాల నుంచి బీజేపీ శ్రేణులు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్‌లో జాతీయ జెండా ఎగురవేసి ప్రధాని మోదీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరపుకోవాలనిసూచించారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రవిప్రసాద్ గౌడ్ డిమాండ్ చేశారు.


నృత్యకళాకారులతో ఆర్ రవిచంద్రన్, కేసీజీఎఫ్ ప్రతినిధులు

సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

మారేడుపల్లి, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): ప్రజాసేవలో భాగస్వామ్యం అవుతున్నవారు గొప్ప మనసున్న మహారాజులని, ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఇంటర్నేషనల్ కల్వకుంట్ల చంద్రసేనా గుప్తా ఫెల్లోషిప్(కేసీజీఎఫ్) ప్రెసిడెంట్ ఆర్.రవిచంద్రన్ అన్నారు. కార్ఖానా వాసవీ నగర్ కాలనీలోని కమ్యూనిటీహాల్‌లో సోమవారం వాసవీ క్లబ్ కేసీజీఎఫ్ సికింద్రాబాద్ సీనియర్ సిటిజన్స్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కమిటీహాల్‌లో నీటి వసతి కల్పనకు సింటెక్స్ వాటర్ ట్యాంక్‌ను అందజేశారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిస్ట్రిక్ గవర్నర్ బి.నర్సింలు, డిస్ట్రిక్ క్యాబినెట్ కోశాధికారి మనోజ్‌కుమార్, డిస్ట్రిక్ కేసీజీఎఫ్ ఇన్‌చార్జి మంచికంటి ప్రకాష్, ఇంటర్నేషనల్ టీం ఇన్‌చార్జి రాయకంటి రాజేశ్వర్, సీనియర్ సిటిజెన్స్ ప్రెసిడెంట్ గౌరీశంకర్, కార్యదర్శి ఎం.అమర్నాథ్, కోశాధికారి ఏ.రాములు, రీజియన్ చైర్మన్ ఏ.ప్రకాష్‌రావు, జోన్ చైర్మన్ పాండురంగం, రీజియన్ కార్యదర్శి సి.జగదీశ్వర్ పాల్గొన్నారు.


టస్కర్ వాహనంపై ఒరిగిన హైమాస్ట్ విద్యుత్ స్తంభం

వినాయకుడిని నిమజ్జనం చేసి వస్తుండగా ప్రమాదం

- వాహనంపై కర్రలకు తాకిన కేబులు వైర్లు
- 'టస్కర్'పై ఒరిగిన హైమాస్ట్ విద్యుత్ స్తంభం

పద్మారావునగర్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండిలో చౌరస్తాలో పెనుప్రమాదం తప్పింది. హైమాస్ట్ విద్యుత్ స్తంభం టస్కర్ వాహనం పడింది. సోమవారం ట్యాంక్‌బండ్‌పై వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జనం చేసి టస్కర్ (టీఎస్ 08యూఎమ్ 1357) వాహనంలో వస్తున్నారు. సీతాఫల్‌మండి చౌరస్తా వైదిక్ విద్యాలయం సమీపంలోకి రాగానే రోడ్డు పక్కన ఉన్న హైమాస్ట్ విద్యుత్ స్తంభానికి బిగించిన కేబుల్ వైర్లు టస్కర్ వాహనానికి అలంకరించిన కర్రలకు తాకాయి. హైమాస్ట్ విద్యుత్ స్తంభం వాహనం వెనుక భాగంపై పడింది. ఆ సమయంలో వాహనం వెనుక భాగంపై ఎవరూ లేకపోడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు, వాహనంలో ఉన్న యువకులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడికి వచ్చి విరిగిపడ్డ విద్యుత్ స్తంభాన్ని తొలగించారు. రోడ్లపై ప్రమాదాలకు దారితీస్తున్న కేబుల్ వైర్లను తొలగించాలని స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

రిహార్సల్స్


తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రిహార్సల్ చేస్తున్న కళాకారులు

ఫొటోలు... ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటో గ్రాఫర్

'విమోచనం' కోసం..

ఏర్పాట్లు


తెలంగాణ విమోచన (సెప్టెంబర్ 17) దినోత్సవానికి నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లో ఏర్పాట్లు

ఫొటోలు... ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటో గ్రాఫర్

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమగ్ర కులగణనను చేపట్టాలి


మాట్లాడుతున్న టీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ కుమార్

తార్నాక, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలో వెంటనే సమగ్ర కులగణనను చేపట్టాలని తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ (టీఎస్‌పీ) రాష్ట్ర అధ్యక్షుడు బారి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో టీఎస్‌పీ విద్యార్థి నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బారి అశోక్ కుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా ధామాషా ప్రకారం రిజర్వేషన్‌లను అమలు చేయడంతోపాటు, ఎన్నికలకు ముందు కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వాలు కులగణన చేపట్టకపోవడం వల్ల కొన్నేళ్లుగా బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయంగా వెనుకబాటుతనానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణనను చేపట్టాలని, లేనిపక్షంలో ఓయూ ఆర్ట్స్ కాలేజీ వేదికగా ఆమరణ నిరహార దీక్ష చేపడుతామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నూకల మధు యాదవ్, పవన్‌వర్మ, మహేష్ గౌడ్, శ్రీకాంత్, కిరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నెల రోజుల్లో 8 బైకులు చోరీ

బైక్ దొంగల ఆటకట్టించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు
ఇద్దరి అరెస్టు, బైక్‌లు స్వాధీనం

హైదరాబాద్‌సిటీ, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): నగరంలో వరుస బైక్ చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు ఘరానా దొంగల పోలీసులు ఆటకట్టించిన వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారి నుంచి 8 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుదీంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల సిటీ కమిషనరేట్ పరిధిలోని ఎస్ఆర్‌నగర్, బంజారాహిల్స్, మదురానగర్, కాచిగూడ, దోమలగూడ తదితర ప్రాంతాల్లో వరుసగా బైక్ చోరీలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. దీంతో టాస్క్‌ఫోర్స్ డీసీపీ సుదీంద్ర ఆదేశాలతో వెస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి దిగారు. టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించి నేరస్థులపై నిఘా పెట్టి ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకున్నారు.

నెల క్రితం జైలు నుంచి బయటకు..

వారిని విచారించగా ఇద్దరూ కడప జిల్లాకు చెందిన ధర్మతేజ అలియాస్ సన్ని, గుర్రప్ప అలియాస్ సంపత్‌గా తేలింది. ధర్మతేజ గతంలో కడప, విజయవాడ, హైదరదాబాద్‌లలో బైక్ చోరీలకు పాల్పడి జైలుకు వెళ్లాడు. ఆగస్టు మొదటి వారంలో జైలు నుంచి విడుదలైన సన్ని తన స్నేహితుడు సంపత్‌తో కలిసి ముఠాగా ఏర్పడ్డాడు. హైదరాబాద్‌లో బైక్‌లు చోరీచేసి, డబ్బులు సంపాదించాలని పథకం వేశాడు, ఇద్దరూ కలిసి ఇటీవల నగరంలో నెల రోజుల వ్యవధిలోనే 8 బైక్‌లు చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఎస్ఆర్‌నగర్ పోలీసులు నిందితులను రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కర్ణాటక నుంచి టెట్రా మద్యం..

- నగరంలో విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

పేట్‌బషీరాబాద్ సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా ఇతర రాష్ట్రాల నుంచి గుట్టుచప్పుడు కాకుండా టెట్రా మద్యం ప్యాకెట్లు తెచ్చి నగరంలో విక్రయించేందుకు యత్నిస్తున్న వ్యక్తిపై కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుత్బుల్లాపూర్ మహదేవపురంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న భవనం వద్ద శివ సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. కర్ణాటక రాష్ట్రం సేడం జిల్లా నుంచి ఓ ప్రైవేట్ ట్రావెల్స్‌లో 67 టెట్రా మద్యం ప్యాకెట్లు తీసుకొచ్చాడు. నగరంలో విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు అతను సెక్యూరిటీగా ఉంటున్న నిర్మాణ భవనం వద్ద దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అతడి వద్ద ఉన్న టెట్రా మద్యం ప్యాకెట్స్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

హైదర్‌నగర్, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): రెండు బైక్‌లు ఢీ కొనడంతో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాలకు చెందిన శ్రావణ్‌కుమార్ కేపీహెచ్‌బీ రోడ్‌నంబర్-1లో నివాసం ఉంటాడు. సోమవారం మధ్యాహ్నం ఇంటికి వెళ్లేందుకు స్నేహితుడు రాఘవేంద్రరావుతో కలిసి ద్విచక్రవాహనంపై వెళ్తూ యూటర్న్ తీసుకునే క్రమంలో ఎదురుగా వచ్చిన ద్విచక్రవాహనం ఢీకొట్టింది. శ్రావణ్‌కుమార్ తలకు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం దగ్గరలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

బర్కత్‌పుర, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): పట్టాలు దాటుతుండగా ఎంఎంటీఎస్ రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే పీఎస్ సీఐ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. యాకత్‌పుర - ఉప్పుగూడ రైల్వే స్టేషన్ల మధ్య సోమవారం 45 ఏళ్ళ వయసు గల వ్యక్తి పట్టాలు దాటుతున్నాడు. వేగంగా వచ్చిన రైలు ఢీకొట్టడంతో అతడే అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న తెలంగాణ సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు తదిరులు

19న సుందరయ్య కళా నిలయంలో

తెలంగాణ సాయుధ పోరాట పాటకు పరిపరి దండాలు సభ

తార్నాక, సెప్టెంబర్ 16 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 19న హైదరాబాద్‌లోని సుందరయ్య కళా నిలయంలో 'తెలంగాణ సాయుధ పోరాట పాటకు పరిపరి దండాలు' అంశంపై సభను నిర్వహిస్తున్నారు. తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో తలపెట్టిన సభను విజయవంతం చేఆయలని రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను సోమవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి, టీపీఎస్‌కె రాష్ట్ర నాయకులు జి. నరేష్, మహేష్ పాల్గొన్నారు.


గాయాలను చూపుతున్న విజయేందర్‌రెడ్డి అతని భార్య, అల్లుడు

కారుతో ఢీకొట్టి.. ఆపై దాడి చేసి

- మద్యం మత్తులో రచ్చ చేసిన యువకులు

చాదర్‌ఘాట్, సెప్టెంబర్ 16(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో ఉన్న యువకులు కారు నడుపుతూ ఎదురుగా వెళ్తున్న మరో కారును ఢీకొట్టిన ఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు.. ముసారాంబాగ్ శాలివాహననగర్ కాలనీకి చెందిన కె.విజయేందర్‌రెడ్డి తన కుమార్తెను ఆస్పత్రికి తీసుకెళ్లి తిరిగి వచ్చాడు. ఇంటి ముందు కారు ఆపి అయనతో పాటు భార్య, అల్లుడు దిగుతుండగా వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొట్టింది. విజయేందర్‌రెడ్డి, అతని భార్య నిర్మలారెడ్డి, అల్లుడు సాయిపవన్‌రెడ్డి యువకులను వారించగా మద్యం మత్తులో ఉన్న అఖిల్‌తో పాటు మరికొందరు కలిసి వారిపై దాడిచేశారు. దీంతో వారికి గాయాలయ్యాయి. బాధితులు మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స అందించారు. దాడికి పాల్పడిన అఖిల్‌ను శాలివాహననగర్ కాలనీలోని మణికంఠ పూజా స్టోర్స్ యజమాని కుమారుడిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడికి పరీక్షలు చేయగా మద్యం తాగినట్లు తేలింది. కేసును మలక్‌పేట ఎస్ఐ సంజీవరెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.